# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



## ధనవంతుడు మరియు దరిద్రుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

అనేకమంది యూదా మతనాయకులు
దేవునికంటే ధనమును ఎక్కువగా
ప్రేమించారని యేసుకు తెలుసు.



దేవునిని కలిగిలేకుండా ధనమును కలిగియుండుట ఎంత వ్యర్ధమో, ధనము పరలోకమును ఇవ్వలేదని చూపుటకు యేసు ఒక ధనవంతుడు పేదవాడిని గూర్చిన ఉపమానం చెప్పాడు.



ఒక ధనవంతుడు
ప్రతిదినము
ఖరీదైన బట్టలను
వేసికొనుచు
సుఖముగా
జీవించేవాడు.



అతడు ప్రతిరోజు మంచి విందు భోజనమును తినేవాడు. తనకు ఏదికావాలంటే దానిని కొని తినుటకు తనకు కావలిసినంత డబ్బు ఉంది.



అతని యింటి వాకిట కురుపులతో నిండిన లాజరు అనే ఒక దరిద్రుడు ఉండేవాడు.





లాజరు ఒంటినిండా
కురుపులు ఉన్నాయి. బహూశా
అతను మంచి భోజనము
చేయకపోవడం వలన అతనికి
రోగము వచ్చి
ఉండవచ్చు.

ధనవంతుని
భోజనపు
బల్లనుండి
పడు రొట్టె
ముక్కలతో
తన ఆకలిని
తీర్చుకొనాలను
కుంటున్నాడు.



కుక్కలు వచ్చి
అతనిపై
దాడిచేసి
అతని
కురుపులను
నాకాయి.
ఆకలితో
అలమటించుచున్న
లాజరును ఎవరూ
పట్టించుకోలేదు.



ఒక దినాన్న లాజరు
చనిపోయాడు.
ఆకలి బాధలకు
తాళలేక
పట్టించుకొనేవారు
ఎవరూ లేక
లాజరు
చనిపోయాడు.



లాజరు చనిపోగానే
దేవదూతలు వచ్చి లాజరును
అబ్రాహాము వద్దకు తీసుకువెళ్ళారు.
దేవుడు లాజరును ఆదరించాడు.



ధనవంతుడు కూడా చనిపోయాడు. అతని ధనము అతని ప్రాణాన్ని కాపాడలేకపోయింది. ఎవరుకూడ అతనిని మరణంనుండి తప్పించలేకపోయారు.



ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడ్డాడు.
అతని సమాధి కార్యక్రమం గొప్పగా జరిగింది.
అనేకమంది అతనిని పొగిడారు.



కాని అవేవికూడా ధనవంతునికి సహాయం చేయలేదు. అతను ఇప్పుడు నరకములో ఉన్నాడు.



నరకములో ధనవంతుడు బాధపడుతూ
అబ్రాహాముతో "తండ్రియైన అబ్రాహామా, నాయందు
కనికరముంచి తన వ్రేలికొనను నీటిలో ముంచి నా
నాలుకను చల్లార్చుటకు
లాజరును
పంపుము.



నేను ఈ అగ్ని జ్వాలలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పాడు."



"నీ జీవితకాలమంతయు
నీకిష్టమైనట్టు సుఖము
అనుభవించావు, లాజరు
కష్టమును అనుభవించాడు"
అని అబ్రాహాము ధనవంతునికి
ప్రత్యుత్తరమిచ్చాడు.





ఇప్పుడు లాజరు నెమ్మది
పొందుచున్నాడు, అయినను
నీ యొద్దకు మేము
రాకుండునట్లు నీకు మాకు
మధ్య మహా అగాధము
ఉన్నది అని అన్నాడు.





"అలాగైతే నా అయిదుగురు
సహోదరులను హెచ్చరించుటకు
లాజరును వారి యొద్దకు పంపుము"
అని ధనవంతుడు
అబ్రాహామును
వేడుకొన్నాడు.



వారు (నా సహోదరులు) ఈ భయంకరమైన చోటికి రావడం నాకిష్టంలేదు అని అన్నాడు.



అప్పుడు అబ్రాహాము ధనవంతునితో-
"నీ సహోదరుల యొద్ద దేవుని
వాక్యము ఉంది" వారు దానిని
అంగీకరించని
యెడల ...



... మృతులలోకములో నుండి
ఒకడు చెప్పినను వారు వినరు అని
ధనవంతునికి సమాధానమిచ్చాడు.



యేసు ఈ లాజరు ధనవంతుడు వృత్తాంతాన్ని చెప్పడం ముగించగానే బహుశా అక్కడ ఉన్న యూదా మతనాయకులకు దేవునిని కాక ధనమును నమ్ముకుంటే జరిగే పరిణామాలు వారికి అర్ధమైయుండవచ్చు.



ధనవంతుడు మరియు దరిద్రుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 16వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16